"మూఢనమ్మకాల నిర్మూలనాచట్ట సాధన" కోసం తనవంతు ప్రయత్నం చేస్తున్నది. ఇలా ఎన్నో విషయాలపై తనదైన శైలిలో కృషి చేస్తున్నమానవ వికాస వేదిక, కొన్ని అనుబంధ విభాగాలతో తన ప్రత్యేకతను చాటుకుంటున్నది.

2006 నవంబర్ నుండి నిరంతరాయంగా పాఠకులను అలరిస్తున్న అక్షరదీపిక "స్వేచ్ఛాలోచన"పత్రిక వాటిలో ఒకటి. వివిధరంగాలలో సుప్రసిద్ధులయిన శాస్త్రవేత్తల,న్యాయవేత్తల,ఉద్యమకారుల,మేధావుల ఆలోచనలకు అక్షర రూపమిచ్చి సామాన్యులకు మానసిక చైతన్యాన్ని పెంచుతున్నది. "నవతరం పెళ్లి వేదిక" ద్వారా కుల,మత,కట్నాలతో సంబంధంలేని పెళ్లిళ్లను యువతరంలో ప్రోత్సహిస్తూ, నవసమాజనిర్మాణానికి వారిని సమాయత్తం చేస్తున్నది. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు సాయమందించటానికి, సంస్థలోని సభ్యుల ఆర్థిక, అనారోగ్య దుస్థితులను తొలగించటానికి, పేద విద్యార్థుల విద్యావృద్ధికి సహకరించేందుకు "చేయూత" అనే విభాగాన్ని 2008 లో మాన్యులు జస్టిస్ జి. చంద్రయ్య గారి చేతుల మీదుగా ప్రారంభించి,నేటికి విజయ వంతం గా నడుపుతున్నది. ఈ మానవతాకృషిని గుర్తించి మానవ వికాస వేదిక కు దాతలిచ్చే విరాళాలపై భారత ఆదాయపు పన్ను శాఖ వారు, సెక్షన్ 80 జి కింద, పన్ను రాయితీ సౌకర్యాన్ని కల్పించారు. భారత సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ వారు సంస్థ చేస్తున్న అవినీతి వ్యతిరేక ప్రచారాన్ని మెచ్చుతూ ఒక ధ్రువపత్రాన్ని కూడా ఇచ్చారు. ఇలాంటి సంస్థలకు దక్కే చాలా అరుదైన గౌరవం ఇది.

నేటి యువతరంలో సామాజిక బాధ్యతను గుర్తింపచేయటానికి, క్రమశిక్షణగల జీవన నైపుణ్యాలను పెంచటానికి " హ్యూమనిస్ట్ యూత్" అనే విభాగాన్ని సమస్త ఏర్పాటు చేసింది, సంస్థ కార్యకర్తల శిక్షణా శిబిరాల కోసం నిర్మించుకున్న "హ్యూమనిస్ట్ సెంటర్" లో ప్రతిఏటా యువతకు, కార్యకర్తలకు అధ్యయన తరగతులను నడుపుతున్నది. కరోనా వైరస్ ప్రపంచాన్ని వణికిస్తున్న భయానక పరిస్థితుల్లో కూడా,లాక్ డౌన్ సమయాల్లో కూడా మానవ వికాస వేదిక తన భావ ప్రచారాన్ని ఆపలేదు."హ్యూమనిస్ట్ స్కూల్" అనే విభాగాన్ని ఏర్పరచి,వివిధ సామాజిక అంశాలపై, నిపుణుల ప్రసంగాలతో వెబినార్లనునిర్వహిస్తున్నది. నేటికి అవి ప్రతి బుధ,శనివారాలలో అవి నడుస్తున్నాయి. ఆ వెబినార్ ప్రసంగాలను యూ ట్యూబ్ వీడియోలుగా మార్చి,అందరికీ అందుబాటులోకి తెచ్చింది. ఇప్పుడు 220 వీడియోలు ఉన్నాయి. ఆసక్తిగలవారు, యూ ట్యూబ్ లో Humanist School అని టైప్ చేసి వాటిని వీక్షించ వచ్చు.

మిత్రులారా !

మానవ వికాస వేదిక, పరిమాణంలో చిన్నసంస్థ కావచ్చు,కానీ గుణాత్మకంగా మెరుగైనదని నేను భావిస్తున్నాను. ఇలాంటి సంస్థలే నేటి తెలంగాణ సాంస్కృతిక ప్రగతికి ఆశాదీపాలు.

ఈ సంస్థ ఈరోజు, రేపు జరిపే మహాసభల్లో చాలా విషయాలు ప్రస్తావనకు రానున్నాయి. ఆయారంగాలలో నిష్ణాతులైన వక్తలు తమ అమూల్య ప్రసంగాలతో మీలో చైతన్యాన్ని నింపనున్నారు. అది మీకే కాక, మీరు చేపట్టే పనులద్వారా తెలంగాణ ప్రజానీకానికి కూడా మేలుచేస్తుందని భావిస్తున్నాను. ప్రజల మెదళ్ళలో పేరుకున్న అజ్ఞానాన్నితొలగించి విజ్ఞాన వికాసాన్నిపెంచగలదని నమ్ముతున్నాను. ఇటువంటి ఒక మహత్తర కార్యక్రమానికి మా హనుమకొండ పట్టణం వేదిక అయినందుకు గర్వపడుతున్నాను.భవిష్యత్ లో మానవ వికాస వేదిక మా జిల్లాలో చేపట్టే ఏ కార్యక్రమానికైనా మా ప్రోత్సాహం ఉంటుందని సవినయంగా విన్నవిస్తూ, ఈ మహాసభలు దిగ్విజయంగా జరగాలని ఆకాంక్షిస్తూ, మీ అందరికీ మరోసారి స్వాగతం పలుకుతున్నాను.

ధన్యవాదాలు,

11-జూన్-2022 ,

హనుమకొండ

- పుల్ల కుమారస్వామి

అధ్యక్షుడు, మహాసభల ఆహ్వాన సంఘం